నవభూమి హైదరాబాద్
14 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:9
www.epaper.navabhoomi.in



# గణేష్ నిమజ్జనం విజయవంతానికి
# ప్రజలందరూ సహకరించాలి

- ❑ వినాయక చవితి సందర్భంగా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది
- ❑ గణేష్ నిమజ్జనం వేడుకలను శాంతియూతంగా ఆనందంగా జరుపుకోవాలని
- ❑ గణేష్ నిమజ్జనాల సందర్భంగా రాజకీయ ర్యాలీలకు అనుమతి లేదు
- ❑ రాజకీయాలకు అతీతంగా ఉత్సవాలు నిర్వహణ
- ❑ శాంతి భద్రతలు కాపాడడంలో కఠినంగా వ్యవహరిస్తాం
- ❑ ప్రజల్లో అపోహాలు కలిగించిన వారిని ఉక్కు పాదంతో అణిచి వేస్తాం
- ❑ స్వేచ్ఛగా మంచి వాతావరణంలో పండుగ జరగాలి
- ❑ ట్రాఫిక్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు
- ❑ వేడుకల్లో అధికారులు అందరు సమన్వయంతో పనిచేయాలి
- ❑ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** జంట నగరాల్లో జరిగే గణేష్ నిమజ్జనం ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రజలందరూ సహకరించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన పత్రిక విలేకరుల సమావేశంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి ఆనంద్ లతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సెప్టెంబర్ 17న అంగరంగ వైభవంగా చేపట్టే నిమజ్జన వేడుకలు రాజకీయాలకు అతీతంగా ప్రశాంతవాతావరణంలో జరగాలని అదిశగా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకల సందర్భంగా ఇప్పటికే రాష్ట్ర ముఖ్య మంత్రి సూచనల మేరకు ఉన్నత అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులతో అలాగే జంట నగరాల్లో జిల్లా కలెక్టర్లు, పోలీస్ ఉన్నత అధికారులు జిల్లా స్థాయిలలో సమావేశాలు నిర్వహించడం జరిగిందని అన్నారు. జంట నగరాల్లో ఎక్కడ కూడా ట్రాఫిక్ కి ఇబ్బంది కలగకుండా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. నిమజ్జన వేడుకల్లో ఎక్కడైనా సమస్యలు, ఇబ్బందులు ఉంటే పోలీస్, రెవెన్యూ శాఖలకు సత్వారమే తెలపాలని అన్నారు. శాంతి భద్రతల విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రజలు, ప్రజా ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని అన్నారు.

ఈ నెల 16న నిర్వహించే మీలాదున్ నబి పండుగను ముస్లిం మత పెద్దలు 19 న పండుగ చేసుకునేలా అంగీకరించినట్లు మంత్రి పేర్కొన్నారు. హైదరాబాద్ ఐక్యత కు ప్రతీకగా నిలుస్తుందని, ఎక్కడైనా పండుగ నేపథ్యంలో అలజడులు సృష్టిస్తే కఠినంగా వ్యవహారిస్తామని స్పష్టం చేసారు. స్వేచ్ఛగా మంచి వాతావరణం లో గణేష్ పండుగ జరగాలని అన్నారు. ప్రజలందరూ సహకరించి పండుగ ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే, అపోహలు సృష్టించే వారిని ఉక్కు పాదంతో అణిచివేస్తామని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో నిమజ్జన వేడుకలు శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తామని ఇప్పటికే జిల్లా స్థాయిలో అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి విది విధానాలపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్ని సెక్టర్లు, సర్కిల్స్, జోనల్స్ లలో ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా అధికార యంత్రాంగానికి దిశా నిర్దేశ్యం చేయడం జరిగిందని అన్నారు. బాలాపూర్, ఖైరతాబాద్ లలో గల విగ్రహాలు పెద్దగా ఉన్నందున పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ మాట్లాడుతూ నిమజ్జనం సందర్భంగా శాంతి భద్రతల నిర్వహణలో పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేయడం జరిగిందని నిమజ్జన వేడుకల్లో 15 వేల మంది, ఇతర జిల్లాల నుండి 3 వేల మంది కేటాయించి పోలీసులు విధులు నిర్వహిస్తున్నట్లు ఇంకను 8 వేలమంది పోలీసులను విధులకు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల సందర్భంగా ప్రభుత్వం నిధులు కేటాయించి పూర్తిగా సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. నిమజ్జన వేడుకలలో ప్రజలు ట్రాఫిక్ ఇబ్బందులు పడకుండా మళ్లింపు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు సహకరించాలని అన్నారు. ఈ సమావేశంలో జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి, అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటాచారి, పోలీస్, జిహెచ్ఎంసి అధికారులు, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్ హైదరాబాద్‌ను ఇండోర్ తరహాలో అద్భుతమైన
## క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు
## అవసరమైన ప్రణాళికలు 3

# కౌశిక్ రెడ్డి మర్యాద నేర్చుకో..

## నీ నోటి దూల వల్ల నేను నోరు తెరిచా

- ❑ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- ❑ నీవే నన్ను రెచ్చగొట్టి..తరిమి తరిమి కొడ్తా అన్నావు
- ❑ ఇంటికి వచ్చి కండువా వేసి తీసుకువెళ్తా అంటే అర్థం ఏంటి..?
- ❑ ప్రాంతీయ బేధాలను రెచ్చగొట్టి ప్రజల మధ్యలో చిచ్చు పెడుతున్నావు
- ❑ తెలంగాణ నీ అయ్యా జాగీరా..నీవు నెక్కర్లు వేసుకున్నప్పుడే నగరానికి వచ్చా
- ❑ వ్యక్తిగతంగా నేను నా గురుంచి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలుసు
- ❑ మహిళలను కించపర్చడం నీకు వెన్నతో పెట్టిన విద్య
- ❑ మహిళా రాష్ట్రపతిని సైతం విమర్శించిన సంగతి రాష్ట్ర ప్రజలకు తెలుసు
- ❑ నీ మాటలతో రాష్ట్రాన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్నావు
- ❑ రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు చేసే మంచి పనులకు సహాయం చేస్తాను



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13, (నవభూమి ప్రతినిధి) :** కౌశిక్ రెడ్డి ముందు నీవు మర్యాద నేర్చుకో..నీ నోటి దూల వల్ల నేను నోరు తెరిచా..లేదంటే నేను మాట్లాడే వాన్ని కాదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం వివేకానంద నగర్ లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు చేసే మంచి పనులకు సలహాలు, సూచనలు చేస్తాం, రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వారిని గౌరవిస్తామన్నారు. కానీ నీలాంటి వాడికి కనీస మర్యాద ఇవ్వమన్నారు. బ్రోకరేజ్ మాటలు మాట్లాడింది నీవు, నేను 10 మందిని బీఆర్ ఎస్ లోకి తీసుకువస్తామని చెప్పింది నీవు కాదా ప్రశ్నించారు. తెలంగాణ నీ అయ్యా జాగీరా ? నీవు నెక్కర్లు వేసుకున్నప్పుడే నగరానికి వచ్చా..నేను ఇక్కడికి వచ్చి 50 ఏళ్లు అయింది. నీవు నా ముందు ఓ బచ్చగాడివి, నేను హైదరాబాద్ వచ్చినప్పుడు చెడ్డీలు కూడా వేసుకోకపోవచ్చని కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులు అందరికీ తెలుసని, వాస్తవాలను వక్రీకరిస్తున్నారన్న సంగతి కూడా తెలుసన్నారు. పార్టీ సీనియర్లను కాదని ఓ జూనియర్ ఎమ్మెల్యే.. సీనియర్ ఎమ్మెల్యే మీద దుర్భాశలు ఆడాడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. నీ ఇంటికి వస్తా అంటే అర్థం ఏంటి..? కండువా వేసి తీసుకువెళ్తా అని కామెంట్లు చేశావు. పార్టీలో నీ పదవి ఏంటి, నీకేం బాధ్యత అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం నీకు పరిపాటిగా మారిందని, మహిళలను కించపర్చడం నీకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. మహిళ రాష్ట్రపతిని సైతం విమర్శించిన సంగతి అందరికీ గుర్తుందన్నారు. దేశంలోని మహిళలను కించపరిచేలా నీ మాటలు ఉంటాయన్నారు. నీ మాటలతో రాష్ట్రాన్ని, వ్యవస్థలను భ్రష్టు పట్టించావన్నారు. ప్రాంతీయ విబేధాలు తీసుకువచ్చావు. ఆంధ్రావాళ్లు, సెటిలర్స్ అని దూషిస్తున్న విషయం ప్రజలు గ్రహిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రాంతీయ విభేదాలను అదుపు చేశాడు. ప్రస్తుతం ప్రాంతీయ బేధాలను రెచ్చగొడుతుంది నీవే, ప్రజల మధ్యలో చిచ్చు పెడుతున్నావు. నేను మాట్లాడిన భాష

# నేడు పీసీసీ అధ్యక్షుడు ప్రమాణ స్వీకార మహోత్సవానికి పెద్ద సంఖ్యలో తరలిరావాలి

### కూకట్‌పల్లి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తల్లి రావాలని పిలుపు

### కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 13, (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు గాంధీభవన్ లో జరగనుందని, కూకట్ పల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు నియోజకవర్గ కార్యకర్తలు నాయకులు ముందుగా బాలనగర్ లోని పార్టీ కార్యాలయానికి ఉదయం10 గంటలకు చేరుకోవాలన్నారు. అక్కడి నుంచి భారీ ర్యాలీతో మధ్యాహ్నం 12:30 గంటలకు గన్ పార్కుకు చేరుకోవాలని తెలిపారు. అనంతరం అక్కడి నుండి పీసీసీ అధ్యక్షుడు మహేష్ తో పాటుగా పాదయాత్రగా వెళ్లి గాంధీభవన్లో జరిగే ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీకి చెందిన అన్ని విభాగాల అధ్యక్షులు ర్యాలీతో తరలి వెళ్లి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై మహేష్ కుమార్‌ని గజమాలతో సన్మానించడం జరుగుతుందని తెలిపారు

# గంగమ్మ ఒడిలోకి చేరుతున్న గణనాథులు

### భక్తి శ్రద్ధలతో నిమజ్జనం చేస్తున్న భక్తులు

### సఫిల్‌గూడ లేక్ పార్క్‌లో మొదలైన సందడి





**మల్కాజిగిరి-నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ , బండ చెరువు లలో వినాయకుల నిమజ్జనోత్సవాల సందడి మొదలయ్యింది. కాలనీలు ,బస్తీలలో ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న విగ్రహాలను భక్తిశ్రద్ధలతో భక్తులు ఉత్సాహంగా వినాయకులను నిమజ్జనం చేస్తున్నారు. చంద్రగిరి కాలనీకి చెందిన శ్రీ విజయ వినాయక స్వామి దేవాలయ నిర్వాహకుడు ఎం రమేష్ తన ఇంటి ఆవరణలో ప్రతిష్టించిన శ్రీ విఘ్నేశ్వరుడిని కారులో తీసుకొచ్చి సఫిల్ గూడ మినీ ట్యాంక్ బండ్ లో సాంప్రదాయ బద్దంగా నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎం రమేష్ మాట్లాడుతూ ప్రజలంతా కూడా వినాయక నిమజ్జనాన్ని భక్తి ప్రవర్తులతో నిర్వహించుకోవాలని ఆయన కోరారు

# దేశ ప్రతిష్టను దెబ్బే తీసే విధంగా రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలకు వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

- శ్రీరాములు అందెల
- దేశ హితం కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ - శ్రీరాములు అందెల
- సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే యెండల అందెల



**మహేశ్వరం నవభూమి ప్రతినిధి :**మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పెండ్యాల నరసింహ ఆధ్వర్యంలో బిజెపి క్వార్టర్స్ లోని బూతు నంబర్లు 151 మరియు162 లలో నిర్వహించినటువంటి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే జిల్లా సభ్యత్వ నమోదు ఇంచార్జ్ యెండల లక్ష్మీనారాయణ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు ఇంటి ఇంటికి వెళ్లి బిజెపి సభ్యత్వ నమోదును చేయించారు



మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ దేశంలోనే అత్యంత శక్తివంతమైన పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీలో సభ్యత్వం నమోదు చేసుకొని మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లక్ష్యం వికసిత్ భారత్ లో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ అనుక్షణం దేశ హితం కోసం పనిచేసే పార్టీ భారతీయ జనతా పార్టీ అని అలాంటి పార్టీలో సభ్యత్వం నమోదు చేసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు, మరి ఇటీవలే చూసుకున్నట్లయితే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు మన దేశ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా ఉందన్నారు, వెంటనే రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు కీసర గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది రాజశేఖర్ రెడ్డి, కీసర హరినాథ్ రెడ్డి, భీమ్ రాజ్, బిక్షపతి చారి, కీసర హరినాథ్ రెడ్డి, గౌరీ శంకర్, బిజెపి సీనియర్ నాయకులు సుల ప్రభాకర్, ప్రధాన కార్యదర్శులు సోమేశ్వర్,గాజుల మధు, వరికుప్పల బుచ్చి రాములు, విక్కీ సాగర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు చింతల రాఘవేందర్ ముదిరాజ్, గడ్డం జగన్, చెల్లంపల్లి రాజశేఖర్ శ్రవణ్, శ్రీధర్, గోలి శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, ముఖేష్ ముదిరాజ్, యాదగిరి యాదవ్, గోలి దినేష్, ప్రశాంత్, నవీన్, భరత్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు

# గ్రేటర్ హైదరాబాద్‌ను ఇండోర్ తరహాలో అద్భుతమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి–** గ్రేటర్ హైదరాబాద్ ను ఇండోర్ తరహాలో అద్భుతమైన క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మున్సిపల్ విభాగపు అధికారులు ఇండోర్ కు వెళ్లి అధ్యయనం చేయాలని అన్నారు. అక్కడ అనుసరిస్తున్న విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించాలన్నారు. ఏయే ఏజెన్సీలు, స్వచ్ఛంద సంస్థలు అక్కడ పనుల్లో పాలుపంచుకున్నాయో తెలుసుకొని చర్చలు జరపాలని, వీలైతే వారిని భాగస్వాములను చేయాలని చెప్పారు. క్లీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు ఇండోర్ కార్పొరేషన్ ఆదాయ వనరులెలా సమీకరిస్తుందనే వివరాలు కూడా తెలుసుకోవాలని చెప్పారు.

హైదరాబాద్ అభివృద్ధితో పాటు జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలీ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

హైదరాబాద్ లో అయిదేండ్ల కిందట కాంప్రహెన్సివ్ రోడ్ మెయింటెనెన్స్ ప్రోగ్రాం కింద 811 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం చేపట్టారని, వాటి నిర్వహణను మాత్రం పట్టించుకోవటం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది డిసెంబర్ తో కాంట్రాక్టు గడువు ముగిసిపోతుందని, అందుకే రోడ్ల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏజెన్సీలను ఉపేక్షించవద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. గడువులోగా అన్ని రోడ్ల పనులను పర్యవేక్షించి, వెంటనే బాగు చేయించాలని చెప్పారు. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి 15 రోజుల్లోగా తనకు పూర్తి నివేదికను అందించాలని సీఎం ఆదేశించారు. తప్పుడు నివేదికలు ఇస్తే అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రోడ్లతో పాటు చెత్త సేకరణపై జీహెచ్ఎంసీపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. ప్రతి ఇంటి నుంచి నిత్యం చెత్త సేకరించేలా పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. అవసరమైతే జీఐఎస్, క్యూ ఆర్ స్కాన్ లాంటి కొత్త







సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని సీఎం చెప్పారు. జీహెచ్ఎంసీలో నిరంతరం జరిగే పనులకు ఆర్థిక ఇబ్బంది లేకుండా నిధుల సమీకకరణకు కూడా స్పష్టమైన ప్రణాళికలు చేసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఇప్పుడున్న బకాయిల చెల్లింపులకు అవసరమైన నిధులను తాత్కాలికంగా సర్దుబాటు చేసుకోవాలని చెప్పారు. ఆదాయం పెంచుకునే మార్గాలతో పాటు, ఇప్పుడున్న లొసుగులను సవరించుకోవాలని అన్నారు. జీహెచ్ఎంసీ ఆస్తుల నుంచి వచ్చే అద్దెలు, అడ్వర్టయిజ్మెంట్లు, హోర్డింగ్ ల ద్వారా వచ్చే ఆదాయం వస్తుందా.. లేదా కూడా పర్యవేక్షించాలని ఆదేశించారు. మూసీ రివర్ డెవెలప్మెంట్ ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. మూసీ పరివాహక ప్రాంతంలో సేకరించే స్థలాల్లో ఉన్న నివాసితులకు పునరావాసం కల్పించాలని స్పష్టం చేశారు. ఎక్కడా తమకు అన్యాయం జరిగిందని నిర్వాసితులు బాధ పడకుండా, వారికి భరోసా కల్పించాలని చెప్పారు. పునరావాస కాలనీలు ఎక్కడెక్కడ ఉన్నాయి, అక్కడ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు ఉన్నాయా.. లేదా అధికారులు స్వయంగా వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు.

చెర్లపల్లి రైల్వే స్టేషన్ అధునీకరిస్తున్నందున, పరిసర ప్రాంతాల నుంచి స్టేషన్ కు చేరుకునే అప్రోచ్ రోడ్లను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. పరిసరాల్లో ఉన్న అటవీ శాఖ భూమిని, పరిశ్రమల విభాగం భూములను వెంటనే స్వాధీనం చేసుకోవాలని సూచించారు. అక్కడున్న పరిశ్రమలను మరో చోటికి తరలించాలని చెప్పారు. స్టేషన్ ముందు పార్కింగ్, కమర్షియల్ జంక్షన్ కు వీలుగా అప్రోచ్ రోడ్లు డిజైన్ చేసుకోవాలని చెప్పారు.

## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజ్ గృహనిర్బంధం





**నవభూమి/ కుత్బుల్లాపూర్,** బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మె సీ శంభీపూర్ రాజ్ ఈ రోజు పోలీసులు హజ్ అరెస్టు చేశారు. మొహించిన పోలీసులు,


## వినాయకుడి మండపం వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమం లో కార్పొరేటర్ జగన్



**నవభూమి/కుత్బుల్లాపూర్,** షిరిడీ హిల్స్ లో అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నా 126 డివిజన్ కార్పొరేటర్ కే జగన్ నాయకులు , షిరిడి హిల్స్ కాలనీ వాసులు పాల్గొనడం జరిగింది.

## నాగార్జున సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు






**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** రోనాల్డ్ రోస్, ఇంధన కార్యదర్శి జన్కో సి ఎండి నాగార్జున సాగర్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఆద్యంతం పరిశీలించారు విద్యుదుత్పత్తి స్థితిగతులను సమీక్షించారు. మొత్తం 8 యూనిట్లలో 7 %శ 100వీఔ% యూనిట్లు మాత్రమే సర్వీసులో ఉన్నాయి. జనరేటర్ రోటర్ స్పైడర్ లోపం కారణంగా ప్రస్తుతం అందుబాటులో లేని 2వ యూనిట్ని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు

## 14న శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ నివాసంలో విస్తృత స్థాయి సమావేశం

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** రేపు ఉదయం 11 గంటలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ నివాసంలో శేరిలింగంపల్లి నియోజవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం.సమావేశం కు హాజరుకానున్న మేడ్చల్ జిల్లా ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు,కార్పొరేటర్లు,పార్టీ ముఖ్య నాయకులు,బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు..ఈ సమావేశం కు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్రెడ్డిహాజరుకానున్నారు.. మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు గారి నివాసం నుండి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల బృందం బయలుదేరుతారు...

# సీఎం వల్లే శాంతి భద్రతల క్షీణత

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**




రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా దెబ్బ తినడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణం. శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి ఇపుడు హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే గాంధీకి బందోబస్తు ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి , డీజీపీ లు కాదా ..? నిన్న దాడులు ఎందుకు ఆపలేదు.

పోలీసులను అడ్డంపెట్టుకొని మా ఎమ్మెల్యే పై దాడి చేసినపుడు రేవంత్ కు, డీజీపీ కి లా అండ్ ఆర్డర్ గుర్తు రాలేదా మీరు ఎందుకు నిన్న చర్యలు తీసుకోలేదు డీజీపీ గారు. గాంధీ చేసిన దాడి కాదు, రేవంత్ రెడ్డి చేసిన దాడి.

మమ్మల్ని ఈరోజు హౌజ్ అరెస్ట్ చేశారు, నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. నిన్నటి దాడికి కారణం సీఎం, డీపీజీ దే. చెయ్యాల్సింది చేసి సన్నాయి నొక్కులు నొక్కుతున్నరు రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు.

ఫిర్యాదు చేయడానికి వెళ్తే అరెస్టులు చేస్తరా? గంటల పాటు తప్పి మహబూబ్ నగర్ అటవీ ప్రాంతానికి తీసుకువెళ్లారు. మమ్మల్ని అరెస్టులు చేస్తారు, హత్యాయత్నం చేసిన అరికపూడి గాంధీని, అనుచరులను బందోబస్తు మధ్య ఇంటికి పంపుతారా? మాకు నీళ్లు కూడా ఇవ్వకుండా గంటల పాటు తిప్పి, దాడులు చేసిన వాళ్లను పోలీసు స్టేషన్ లో కూర్చోబెట్టి బిర్యానీలు తినిపించారు. రాచ మర్యాదలు చేశారు. నిన్న జరిగిన దాడికి కర్త, కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డి. రేవంత్ డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది.

తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని పాడుచేయొద్దని, పోలీసుల గౌరవాన్ని తగ్గించవద్దని మేము సంయమనం పాటించాం. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు, కార్యకర్తలను నిన్న సాయంత్రం నుంచి ఎక్కడిక్కడ హౌజ్ అరెస్టులు చేస్తున్నారు. ఫోన్లు చేసి పోలీసు స్టేషన్లకు రావాలని భయబ్రాంతులకు గురి చేస్తున్నరు. ఇంత దుర్మార్గమా..? నీ హౌజ్ అరెస్టులతో మా ఆత్మ విశ్వాసం పెరుగుతుందే తప్ప తరగదు ఎమర్జెన్సీ కన్నా దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి. వి త్తొ్త క టి నాటితే మొక్కొక్కటి మొలుస్తుందా. పైన సక్కగ వుండాల్సిన నీకే వక్ర బుద్ధి ఉంటె కింది స్థాయిలో సక్కగా ఉంటారా ? తన అసభ్య ,సంస్కార హీన మైన భాష ను మార్చుకోకుండా యూ ట్యూబ్ చానళ్లకు నీతులు చెబుతున్నాడు. ముందు నువ్వు సక్కగా మాట్లాడితే అందరూ సక్కగా అవుతారు, యదా రాజ తథా ప్రజ అన్నట్లు ఉంది.

కోమటి రెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బిఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. తొమ్మిది నెలల్లో పాలన పై కాకుండా పైసల పై దృష్టి పెట్టడం వల్లే శాంతి భద్రతలు పాతాళానికి పోయాయి. మీడియాకు లీకులు ఇవ్వడం ద్వారానూ, చిట్ ఛాట్ లలో చెప్పడం ద్వారానో శాంతి భద్రతలు అదుపులోకి రావు.

సీఎం నోరు అదుపులో పెట్టుకోక బజారు భాష మాట్లాడుతున్న తీరు, రాగ ద్వేషాలు పెంపొందించేట్టుగా చేస్తున్న వ్యవహారాలు రాష్ట్రంలో ప్రశాంతతను మంట గలుపుతున్నాయి. ఫిరాయింపుల పై ఢిల్లీలో ఒక్క మాట గల్లీ లో ఒక్క మాట మాట్లాడుతున్నాడు ఎన్నికే లేకున్నా పి ఎస్ సి చైర్మన్ను నియమించి ఎన్నిక జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం.

అన్నిటి మీద రేవంత్ ది యూ టర్న్ రాజకీయమే. చెప్పేదొకటి చేసేదొకటి సీఎం డ్రామాల తోనే రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటున్నది. మా మీద ఉన్న కక్ష తెలంగాణ మీద చూపకు. కూర్చున్న చెట్టును నరికేయకు అన్నిట్లో నెంబర్ వన్ గా ఉన్న తెలంగాణ ను నీ నియంతృత్వ పోకడలతో నిర్వీర్యం చేయకు రేవంత్ డీజీపీ పదవి చాలా



ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడటం దుర్మార్గం. పోలీసుల పట్ల గతంలో రేవంత్ రెడ్డి ఎంత దుర్మార్గంగా ప్రవర్తించారో అందరికి తెలిసిందే. ఎలా బండ భూతులు మాట్లాడిండో అందరికి తెలుసు. గుడ్డిగా రేవంత్ రెడ్డిని ఫాలో కావొద్దని, విచక్షణతో పని చేయాలని, చట్టం ప్రకారం నడుచుకోవాలని డీజీపీ గారిని, పోలీసులను కోరుతున్నాను. రాహుల్ గాంధీ దేశం బయట స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గురించి లెక్చర్లు ఇవ్వడం కాదు ..నీ పార్టీ కాంగ్రెస్ పాలిస్తున్న తెలంగాణ లో ప్రజల పై విధిస్తున్న ఆంక్షల మీద మాట్లాడు ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు, పీఏసీ నియామకం కానీ రాజ్యాంగ ఉల్లంఘనలు. దీని నుంచి దృష్టి మరల్చేందుకు వ్యక్తుల మధ్య కొట్లాటలాగా చేస్తున్నరు. దాడులు చేసే ప్రయత్నం చేస్తున్నాడు .డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ ప్రజల సమస్య మీద నుంచి దృష్టి మరల్చుతున్నడు. హైడ్రాతో హైడ్రామా చేస్తున్నారు, వరద బాధితులకు సాయం చేయకుండా మీ మీద దాడి చేయించాడు. రైతు బంధు గురించి అడిగితే కాళేశ్వరం ప్రాజెక్టు అంటడు డ్రామాలు కట్టిపెట్టు, ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయి పోరాటాలు, కొట్లాటలు మాకు కొత్త కాదు. ఖమ్మం, హైదరాబాద్ లో మిమ్మల్ని మీరు రాళ్లతో కొట్టవచ్చు. మీరు విసిరే రాళ్లే అధికారంలోకి బిఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు అవుతాయి జాగ్రత్త. 16వ ఆర్థిక సంఘం గురించి మీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయుతంగా బలమైన వాదనను వినిపించాం.టి ప్రాజెక్టులకు, మిషన్ భగీరథకు, రాష్ట్ర అభివృద్ధికి నిధులు కావాలని కోరాం.

౧ రాజకీయం కాదు, రాష్ట్రం ముఖ్యమని భావించి వాస్తవాలు లెక్కల రూపంలో చెప్పాం. 16వ ఆర్థిక సంఘాన్ని సాయం కోరాం.

ఆంధ్రా నాయకుల మీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్ గారిని, యాదాద్రిని నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అన్నడు రేవంత్ రెడ్డి.

డిఫెన్స్ లో ఉన్న ప్రతిసారి కొత్త డ్రామా చేస్తున్నడు. కేసీఆర్ గారు అన్ని వర్గాల ప్రజలను కడుపులో పెట్టుకున్నడు. పీఏసీకి ఎన్నిక జరిగిందని నిన్న రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా జరిగింది. రాజ్యాంగం ప్రకారం ఎన్నిక పెట్టాలి కానీ, జరగలేదు.

ఏ రోటికాడ ఆ మాట మాట్లాడుతున్నడు రేవంత్ రెడ్డి. ఆదానికి ఓల్డ్ సిటీ అప్పజెప్పుతానని మాట మార్చిండు. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్ లో నీ పెత్తనం ఏంటని గాంధీ కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. దానికి సమాధానంగానే కౌశిక్ రెడ్డి మాట్లాడారు తప్ప, సెటిలర్ల మీద కౌశిక్ కామెంట్ చేయలేదు.

ముందు రెచ్చగొట్టింది గాంధీ. గాంధీ అనే వ్యక్తికి చెప్పిన సమాధానం అది.

తొక్కిసలాటలో భుజం నొప్పి మొదలైంది. ఎమ్మారై స్కాన్ తీసి 15 రోజుల పాటు ఫిజియోథెరపీ సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడిక్కడ బిఆర్ఎస్ నాయకులను అరెస్టులను చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు మహిళలని చూడకుండా అరెస్టులు చేయడం దుర్మార్గం. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

# కౌశిక్ రెడ్డి మర్యాద నేర్చుకో..

**(1వపేజీ తరువాయి)**తప్పే కానీ నువ్వే రెచ్చగొట్టావు.. సీనియర్ నాయకుడిగా, ఎమ్మెల్యేగా నేను ఎన్నడూ తప్పుగా మాట్లాడలేదు. నీవే నన్ను రెచ్చగొట్టి.. తరిమి తరిమి కొడ్తా అన్నావు. రా చూసుకుందాం. ఇక్కడ ఎవరూ చేతగాని వారు లేరని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వ్యక్తిగతంగా నేను నా గురుంచి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు తెలుసని, నేను ప్రజల మనిషిని స్పష్టం చేశారు. రాజకీయాలు చేయడం తెలుసు, అభివృద్ధి చేయడం కూడా తెలుసని గాంధీ అన్నారు. నీవు ఏ భాష మాట్లాడింది అందరికి తెలుసు. నీవెలా మాట్లాడితే నేను కూడా అలాగే మాట్లాడతానని కౌశిక్ రెడ్డిని ఉద్దేశించి గాంధీ స్పష్టం చేశారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ కార్యక్రమాలకు హాజరుకండి

## కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్ రెడ్డి, సంజయ్‌లకు సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమాలకు హాజరుకావాలంటూ నలుగురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం లేఖలు పంపించారు. 1948, సెప్టెంబరు 17న తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కోరారు.

# భక్తి ప్రపత్తులతో కుంకుమార్చన



**మేడ్చల్ - నవభూమి:** మేడ్చల్, పట్టణంలోని రాఘవేంద్రనగర్ కాలనీలోని నెలకొల్పిన వినాయక మండపం వద్ద శుక్రవారం రాత్రి కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్చకులు మాధవశర్మ ఆధ్వర్యంలో జరిగిన కుంకుమార్చనలో 108 మంది మహిళలు పాల్గొన్నారు. వేద మంత్రోచ్ఛరణల మధ్య మహిళలు భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# జీహెచ్‌ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్‌ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై సీఎం ఆరా



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** జీహెచ్‌ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం. టెండర్లు పొంది పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దన్న సీఎం. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేసిన సీఎం. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15రోజుల్లోగా అందించాలన్న సీఎం. తప్పుడు రిపోర్ట్ లు ఇస్తే అధికారులపైనా చర్యలు తప్పవన్న సీఎం. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్ లను వాలంటీర్స్ గా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం. హోమ్ గార్డ్స్ తరహాలో వారికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలన్న సీఎం. ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరించాలని అధికారులకు ఆదేశించిన సీఎం.

# హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్.

## బ్యాగ్స్ యూజర్ ఫీజు సేకరణ ఎన్హెచ్ఏఐ నుండి ఒప్పందం

**హైదరాబాద్, 13 సెప్టెంబర్(నవభూమి):** ఇంజినీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఇపిసి) కాంట్రాక్టు సేవలలో అగ్రగామిగా ఉన్న హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్, ములవాడలో యూజర్ ఫీజు వసూలు చేసే ఏజెన్సీగా వ్యవహరించినందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా నుండి వర్క్ ఆర్డర్‌ను పొందినట్లు ప్రకటించింది. కిమీ నుండి భుజాలతో 2 లేన్‌లకు విస్తరించడానికి ఎఫ్ పి కర్ణాటక రాష్ట్రంలోని ఎన్ హెచ్ 218 బీజాపూర్ హుబ్లీ విభాగంలో 4.40 నుండి 56.00 వరకు. అవార్డు పొందిన ప్రాజెక్ట్ విలువ రూ.2.59 కోట్లు.ఇంకా, కంపెనీ బోర్డు సెప్టెంబర్ 16, 2024న సమావేశమై స్వేర్ పోర్ట్ షిప్‌యార్డ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో సంభావ్య విలీనానికి సంబంధించిన ప్రతిపాదనను మూల్యాంకనం చేస్తుంది, తద్వారా రెండు వ్యాపారాల బలాలు మరియు సినర్జీలను కలపడం. అన్ని వాటాదారులకు ప్రయోజనం చేకూర్చడానికి మరియు తదనుగుణంగా, ప్రతిపాదిత విలీనానికి సంబంధించిన అన్ని అవసరమైన చర్యలను నిర్వహించడానికి మరియు పర్యవేక్షించడానికి "నిర్దిష్ట లావాదేవీల కమిటీ"ని ఏర్పాటు చేయండి. ఈ కమిటీ విలీన నిర్ణయాన్ని సకాలంలో సులభతరం చేయడానికి, పర్యవేక్షించడానికి సమర్థవంతంగా అమలు చేయడానికి కంపెనీ తరపున పని చేస్తుంది.

బి.జీ నుండి అందుకున్న మెస్సర్స్ హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్‌కు వర్క్ ఆర్డర్ లభించిందని కంపెనీ ఇంతకు ముందు నివేదించింది. షిర్కే కాన్స్. టెక్. ప్రై.లి. లిమిటెడ్. అవార్డు పొందిన ప్రాజెక్ట్ విలువ రూ. 30 కోట్లు. హజూర్ మల్టీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్. భారతదేశం యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న మౌలిక సదుపాయాల ప్రకృతి దృశ్యంలో ముందంజలో ఉంది, వ్యూహాత్మకంగా అధిక-నాణ్యత మరియు విశ్వసనీయమైన ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ మరియు కన్‌స్ట్రక్షన్ (ఈపీసీ) కాంట్రాక్టు సేవలను అందించడానికి అంకితమైన వ్యాపారాన్ని అభివృద్ధి చేయడంలో ముందుంది. దేశ నిర్మాణ ప్రక్రియలో పెరుగుతున్న డిమాండ్‌కు ప్రతిస్పందిస్తూ, హెచ్ఎమ్పిఎల్ పరిశ్రమలో కీలకమైన ఆటగాడిగా వేగంగా ఉద్భవించింది.

# అభివృద్ధి చెందుతున్న వస్త్ర రంగం

## వేగాన్ని ఉపయోగించుకుంటున్న నందన్ డేనిమ్ లిమిటెడ్

**హైదరాబాద్, 13 సెప్టెంబరు(నవభూమి):** డెనిమ్ పరిశ్రమలో నందన్ డెనిమ్ లిమిటెడ్ అగ్రగామిగా ఉంది. భారతీయ వస్త్ర పరిశ్రమ అపూర్వమైన ఉప్పెనకు సిద్ధమవుతున్నందున, ఈ అద్భుతమైన వృద్ధి ద్వారా అందించబడిన అవకాశాలను ఉపయోగించుకోవడానికి వస్త్ర కంపెనీలు వ్యూహాత్మకంగా ఉన్నాయి. భారతదేశం నుండి వస్త్ర ఎగుమతులు ఎఫ్ వై26 నాటికి %వి%65 బిలియన్లకు చేరుకుంటాయని ఇటీవలి పరిశ్రమ అంచనాలు సూచిస్తున్నాయి, దేశీయ మార్కెట్ 2030 నాటికి %వి%350 బిలియన్లకు చేరుకోవచ్చని అంచనా వేస్తున్నారు. ఈ ఆశావాద దృక్పథం ఈ రంగానికి పరివర్తనాత్మక వృద్ధిని సూచిస్తుంది, పరిశ్రమకు గణనీయమైన సామర్థ్యాన్ని అందిస్తుంది. ఆవిష్కరణ మరియు విస్తరించేందుకు సిద్ధంగా ఉన్న ఆటగాళ్లు.

టెక్స్‌టైల్ మార్కెట్‌లో ఊహించిన వృద్ధి, ఆరోగ్య సంరక్షణ, ఆటోమోటివ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల అభివృద్ధి చెందుతున్న అవసరాల ద్వారా నాణ్యమైన వస్త్రాలకు ప్రపంచ డిమాండ్‌ను పెంచే విస్తృత ధోరణిని నొక్కి చెబుతుంది. పరిశ్రమ ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా మరియు అత్యాధునిక సాంకేతికతలను అవలంబిస్తున్నందున, కంపెనీలు చురుకైనవి మరియు ముందుకు ఆలోచించే స్టాండ్‌లు ఎంతో ప్రయోజనం పొందుతాయి. దేశీయ మరియు అంతర్జాతీయ మార్కెట్ విస్తరణపై దృష్టి పెట్టడం, స్థిరత్వం మరియు నాణ్యత పట్ల కంపెనీ నిబద్ధతతో పాటు, ఈ అభివృద్ధి చెందుతున్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకునేలా చేస్తుంది.

పరిశ్రమ యొక్క వృద్ధికి బలమైన ప్రభుత్వ కార్యక్రమాలు మరింత మద్దతునిస్తాయి, ఇవి ఉత్పాదక సామర్థ్యాలను పెంపొందించడానికి మరియు రంగం అంతటా ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి అవకాశం ఉంది. ఈ కార్యక్రమాల యొక్క నిర్దిష్ట ఫలితాలు చూడవలసి ఉన్నప్పటికీ, వస్త్ర పరిశ్రమలో బలమైన పునాదిని కలిగి ఉన్న కంపెనీలు అభివృద్ధి చెందుతున్న ప్రకృతి దృశ్యం నుండి నావిగేట్ చేయడానికి మరియు ప్రయోజనం పొందేందుకు తమను తాము బాగా గుర్తించగలవని భావిస్తున్నారు.

# ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్

## బోర్డు సెప్టెంబర్ 16న నిధుల సమీకరణను పరిగణించనుంది

**హైదరాబాద్, 13 సెప్టెంబరు (నవభూమి):** ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్ రసాయనాల వ్యాపారం, మధ్యవర్తుల తయారీ, వ్యవసాయోత్పత్తులు మరియు వినియోగ వస్తువుల యొక్క వివిధ ఇతర ఉత్పత్తులను పెంచడాన్ని పరిగణనలోకి తీసుకునేందుకు కంపెనీ డైరెక్టర్ల బోర్డు సోమవారం, సెప్టెంబర్ 16, 2024న నిర్వహించబడుతుంది. కన్వర్టిబుల్ ఈక్విటీ వారెంట్లు మరియు/లేదా ఈక్విటీ షేర్లను ప్రిఫరెన్షియల్ ప్రాతిపదికన జారీ చేయడం ద్వారా నిధులు, సభ్యుల ఆమోదం మరియు వర్తించే ఇతర చట్టబద్ధమైన / నియంత్రణ ఆమోదాలతో సహా అవసరమైన ఆమోదాలకు లోబడి ఉంటాయి. ఇటీవల, కంపెనీ జూలై 9, 2022న జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో విదేశీ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్ల జారీని ఆమోదించినట్లు కంపెనీ ప్రకటించింది. బోర్డు నిబంధనల ప్రకారం 25 బాండ్‌లను ఈక్విటీ షేర్‌లుగా మార్చడాన్ని పరిశీలించి ఆమోదించింది. ఎఫ్ సి సి బి యొక్క సమస్య. ఇటీవల, జూన్ 17, 2024న జరిగిన సమావేశంలో డైరెక్టర్ల బోర్డు కూడా ఎఫ్ సి సి బి యొక్క ఇష్యూ యొక్క నిబంధనలు మరియు షరతుల ప్రకారం 75 బాండ్లను ఈక్విటీ షేర్లుగా మార్చడాన్ని పరిశీలించి ఆమోదించింది.

ఇంతకుముందు, ఎవెక్సియా లైఫ్‌కేర్ లిమిటెడ్. ఇది ఇంగ్లాండ్ మరియు వేల్స్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్‌తో రిజిస్టర్ చేయబడిన "ఎవెక్సియా లైఫ్ కేర్ ఆఫ్రికా లిమిటెడ్" అనే అనుబంధ కంపెనీని విలీనం చేసినట్లు ప్రకటించింది. ఇంగ్లాండ్ మరియు వేల్స్ కోసం రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ దీని కోసం సర్టిఫికేట్ ఆఫ్ ఇన్కార్పొరేషన్ జారీ చేసింది. ఎవెక్సియా లైఫ్‌కేర్ ఆఫ్రికాలో పాథాలజీ ల్యాబ్‌లను ఏర్పాటు చేయడానికి కొత్త అనుబంధ సంస్థను ఏర్పాటు చేసింది

# సీతారాం ఏచూరి మరణం సిపిఎం పార్టీకి తీరని లోటు

**బూర్గంపాడు సెప్టెంబర్ 13 బూర్గంపాడు:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సిపిఎం బూర్గంపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బత్తుల మాట్లాడుతూ పీడిత ప్రజల సంక్షేమం కోసం జీవితాన్ని వెచ్చించి దేశ రాజకీయాల్లో వామపక్ష నేతగా అత్యంత కీలక పాత్ర పోషించిన సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించడం అత్యంత బాధాకరమైన విషయం, ఆయన మృతి పీడిత ప్రజలందరికి తీరని లోటును మిగుల్చుతుంది. వామపక్ష భావజాలంతో విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో ప్రవేశించి అంచెలంచెలుగా ఎదిగి దేశాన్ని ప్రభావితం చేసే నాయకుడిగా నిలిచారు. మేధావిగా, ఆర్థికవేత్తగా, వక్తగా, రాజకీయ విశ్లేషకుడిగా, రాజ్యసభ సభ్యుడిగా నిరంతరం పేద ప్రజల పక్షం వహించారు. తెలుగు వారైన ఏచూరి, ప్రజల పక్షాన నిలిచి జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజల గౌరవం మరింత పెంచారు.

## బీసీల 'కుల గణన' రిజర్వేషన్‌ల విషయమై సంప్రదింపులు



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి–** తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ కమిషన్ సభ్యులు పూర్వ బీసీ కమిషన్ అధ్యక్షులు సభ్యులతో సమావేశమై బీసీల "కుల గణన" రిజర్వేషన్‌ల విషయమై సంప్రదింపులు చేయటం జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యులకు తాము గతం లో సేకరించినటువంటి సమాచారాన్ని సమావేశం లో వ్యక్తపరచి ప్రస్తుత కమిషన్ కు అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని తెలపడం జరిగింది. తరుచుగా సమావేశమై పరస్పర చర్చలు జరుపుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సమావేశం లో ఛైర్మన్ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మి పాల్గొనగా పూర్వ బీసీ కమిషన్ ఛైర్మన్ శ్రీ.బి.ఎస్. రాములు, డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు సభ్యులు డాక్టర్ ఆంజనేయ గౌడ్ , జూలూరి గౌరీ శంకర్, సి.హెచ్, ఉపేంద్ర, శుభ ప్రద్ పటేల్, కే. కిశోర్ గౌడ్ పాల్గొన్నారు.

## ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కార్యవర్గం డాక్టర్. ఎస్ ఎం హస్సేనీ (ముజీబ్) కి ఘనంగా సన్మానం



**ఖైరతాబాద్ ,సెప్టెంబర్ 13 (నవభూమి ప్రతినిధి),** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ ఎం హుస్సేనీ (ముజీబ్) ఈ రోజు ఖైరతాబాద్ గణనాధుని దర్శనం చేసుకున్నాడు ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మాట్లాడుతూ దేశములో ప్రజలు ప్రకృతి వైపరీత్యాల వల్ల తీవ్రంగానష్టపోయారని వారందరికీ ఉపశమనం కలిగించాలని విఘ్నేశ్వరునికి వేడుకున్నానని అన్నారు అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఉద్యోగులు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్ర ఉద్యోగులు ప్రభుత్వము చేపడుతున్న సంక్షేమ పథకాలు లబ్దిదారులకు సవ్యంగా చేరేలా కృషి చేయాలనీ అన్నారు. డాక్టర్ ముజీబ్ తో పాటు కేంద్ర సంఘ ప్రచార కార్యదర్శి శ్రీమతి శైలజ, క్రీడా కార్యదర్శి శ్రీ బొల్లిగిద్ద శంకర్, హైదరాబాద్ జిల్లా సహా అధ్యక్షుడు శ్రీ కే ఆర్ రాజ్ కుమార్ మరియు సంయుక్త కార్యదర్శి శ్రీ వైదిక్ శస్త్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా ఖైరతాబాద్ గణేష్ ఉత్సవ కమిటీ కార్యవర్గం డాక్టర్ ముజీబ్ గారిని ఘనంగా సన్మానించి గౌరవించుకున్నార

## వరద బాధితులకు దుప్పట్లు పంపిణీ

**తిరుమలయపాలెం నవభూమి సెప్టెంబర్ 13–** తిరుమలయపాలెం మండలం రాకాసి తండ గ్రామంలో ఇటీవల కురిసిన బారి వర్షాల దాటికి సర్వం కోల్పోయి ఇబ్బందులకు గురవుతున్న బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి దుప్పట్లు పంపిణీ చేసిన కందాల అనుచరుడు బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు ఆర్మీ రవి, నాయకులు ఛామకూరి రాజు, రంగాపురం బాలకృష్ణ గౌడ్, సాగర్ రెడ్డి, బానోత్ మోహన్, మల్లయ్య మరియు నరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాధితులు కొప్పుల ఉపేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# పవర్ లిఫ్టర్ వంశీకి అభినందనలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి–** ఇటీవల యూరప్ లోని మాల్టా లో జరిగిన అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ లో బంగారు పతకం సాధించి, అక్టోబర్ 4 నుండి 13 వరకు సౌత్ ఆఫ్రికాలో జరగబోతున్న కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు మోడెం వంశీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యువజన అభివృద్ధి పర్యాటక క్రీడలు సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి వాణి ప్రసాద్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ కే శివసేనారెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి ఏ సోనీ బాలాదేవి..... అభినందించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించి వారి ప్రతిభకు ప్రోత్సాహం కల్పించడానికి సమగ్రమైన నూతన క్రీడా విధానం రూపొందిస్తామన్నారు. ఒలంపిక్ క్రీడాంశాలతో పాటు ఇతర క్రీడాంశాలకు కూడా సముచిత ప్రాధాన్యత ఇచ్చే విధంగా మార్గదర్శకత్వాలు రూపొందిస్తామని శివసేన రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం కు చెందిన మోడెం వంశీ సౌత్ ఆఫ్రికాలోని కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్కు హాజరయ్యేందుకు లేసినో "ఫౌండేషన్ చైర్మన్ పట్నం అనూష రెడ్డి లక్ష రూపాయల చెక్కును బహుకరించారు



# ఖబర్ధార్ కౌశిక్..వళ్ళు నోరు అదుపులో పెట్టుకో

■ కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్

**శామీర్‌పేట, సెప్టెంబర్ 13 (నవభూమి ప్రతినిధి) :** బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మతి భ్రమించిందని, ఖబర్ధార్ కౌశిక్.. వళ్ళు నోరు అదుపులో పెట్టుకో అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ హెచ్చరించాడు. శుక్రవారం ఆయన శామీర్‌పేటలోని ఎన్ పి జి డ్రీం వ్యాలీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశాంతంగా ప్రజా పాలన చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక నిందలు వేస్తున్నారని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై నక్క ప్రభాకర్ గౌడ్ మండి పడ్డారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కౌశిక్ రెడ్డి అనుచితమైన వాఖ్యలు చేయడాన్ని ప్రభాకర్ గౌడ్ తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. కౌశిక్ రెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నాడని, దమ్ముంటే రాజీనామా చేసి మళ్ళీ గెలువలని సవాల్ చేశారు. గాంధీనీ తాము కాపడుకుంటామని, ఎలాంటి హాని జరుగనివ్వమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఆంధ్ర, తెలంగాణ ఫీలింగ్ తెస్తున్నారని కాంగ్రెస్ కు అందరు సమానమేనని అన్నారు. గతంలో 30 మంది టీడీపీ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లోకి తీసుకోలేదా అని వారు చేస్తే ఒప్పు మేము చేస్తే తప్పా అని ప్రభాకర్ గౌడ్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు



మానుకోవాలని సూచించారు. పదవులు పోయేసరికి బిఅర్ఎస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారని నక్క ప్రభాకర్ అన్నారు. కౌశిక్ రెడ్డి అహంకారంగా మానుకోవాలని సూచించారు లేదా పరిణామాలు మరోలా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వై ఎస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముజీబ్, అశోక్, వెంకటేష్, భిక్షపతి, రమేష్, భాస్కర్ గౌడ్, నర్సింహా రెడ్డి, ఎం ఆంజనేయులు, ఎస్ ఆనంద్, పి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగ సందర్భంగా డైమండ్ యూత్ అసోసియేషన్ వారిలో అన్నదానం నిర్వహించిన మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మున్సిపల్ పరిధిలో శుక్రవారం రోజున వినాయక చవితి పండుగ సందర్భంగా డైమండ్ యూత్ అసోసియేషన్ వారి వినాయక దేవునికి మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరి అన్నదాన కార్యక్రమంలో ముఖ్యతిథిగా ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఘట్ కేసర్ మున్సిపల్ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ... వినాయక చవితి సందర్భంగా అబ్బాసాని యాదగిరి అన్నదాన కార్యక్రమం పెట్టడం అనేది చాలా సంతోషకరమైన విషయమని తెలియజేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా సుఖశాంతులతో సంతోషంగా ఉండాలని కోరారు. ఘట్ కేసర్ మున్సిపల్ ప్రజలందరి మీద వినాయక దేవుని ఆశీస్సులు ఉండాలని తెలపడం జరిగింది. అదేవిధంగా 11 రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొనాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 17 వ వార్డు కౌన్సిలర్ బేతాళ నర్సింగ్ రావు,18 వ వార్డు కౌన్సిలర్ కుతాడి రవీందర్, కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ రాధాకృష్ణ, మాజీ ఉప సర్పంచ్ రాజబోయిన యాదగిరి, మాజీ వార్డు సభ్యులు బర్ల దేవేందర్ ముదిరాజ్, సోమసాని రమేష్, సీనియర్ నాయకులు ఆంజనేయులు పంతులు, రాములు, శశిధరన్, భూషణం, పోన్నయ్య, సారా శ్రీనివాస్, శివరాత్రి సురేష్,





హనుమంతు, శ్రీనివాసు,భాను, ప్రశాంత్, ప్రవీణ్, బాల, పరిపూర్ణ చారి, రాకేష్,భార్గవ్,డైమండ్ యూత్ అసోసియేషన్ వారు భక్తులు పాల్గొన్నారు.

# ముందుస్తు బిఆర్ఎస్ నాయకులు అరెస్టు పోలీసులు







**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ముందస్తు అక్రమ అరెస్టుల్లో భాగంగా ఈరోజు 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యానారాయణ ని, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ ని జీడిమెట్ల పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. వారితో పాటు పార్టీ నేతలు రవి కుమార్, సాజిద్, లక్మన్, మహేష్ యాదవ్, ఇస్మాయిల్, మహేందర్ , నగేష్ తదితరులు ఉన్నారు. పేట్ బషీరాబాద్ పోలీసు రా వ్ కోల్ చెందీన బిఆర్ ఎస్ యూత్ నాయకులు సాయికిరణ్ గౌడ్ ను అరెస్టు చేసి, పోలీసుస్టేషన్ తరలించారు

# అమెరికాలో ప్రవాస భారతీయుల ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్ నవభూమి బ్యూరో:** లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇటీవల తన అమెరికా పర్యటనలో భాగంగా డల్లాస్, వాషింగ్టన్ డీసీ లలో ప్రవాస భారతీయులు,విద్యార్థులతో ఆత్మీయ సమావేశాలు,ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించారు ఆయా కార్యక్రమాలలో టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ కూడా పాల్గొన్నారు





# విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు

- కాంగ్రెస్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి
- వినాయకుడి మండాపాల వృద్ధి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు











**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** వినాయక చవితి సందర్భంగా పలు కాలనీల ప్రజలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అన్నదాన కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు ఈరోజు వినాయక చవితి సందర్భంగా ఇంద్రన్న రాజీవ్ గృకల్ప అంబేద్కర్ వీధి లోని అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఇంద్రన్న కాలనీ ఫేస్ 1 ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలనా స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజ చేసి అన్నదాన కార్యక్రమం కే.ఎస్.ఆర్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్ గౌడ్, సాయి కుమార్ గౌడ్, సునీల్, జ్యోతి, రాధా, మల్లమ్మ, దేవి, దుర్గా లక్ష్మి, మనీషా,మహేష్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఈరోజు వినాయక చవితి సందర్భంగా ఇంద్రన్న కాలనీ ఫేస్ 1 లోని అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఇంద్రన్న కాలనీ ఫేస్ 1 ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజ చేసి అన్నదాన కార్యక్రమం కే.ఎస్.ఆర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, జగన్, నాగరాజు, నాగలక్ష్మి, అరుణ, వెంకటరమణ, వెంకటలక్ష్మి, సాయి, గణేష్, సాయికుమార్, వరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు. ఈరోజు వినాయక చవితి సందర్భంగా ఇంద్రన్న కాలనీ ఫేస్ 1 లోని అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఇంద్రన్న కాలనీ ఫేస్ 1 ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి ఆ స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజ చేసి అన్నదాన కార్యక్రమం కే.ఎస్.ఆర్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, జగన్, నాగరాజు, నాగలక్ష్మి, అరుణ, వెంకటరమణ, వెంకటలక్ష్మి, సాయి, గణేష్, సాయికుమార్, వరుణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్లో బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** గాజులరామారం డివిజన్ కి సంబంధించి సభ్యత్వ కార్యక్రమం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత అధ్యక్షతన స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి సమక్షంలో జరిగినటువంటి నమోదు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ గాజులరామారం డివిజన్ సభ్యత్వ కార్యక్రమం ఇన్చార్జీలు జిల్లా ఉపాధ్యక్షులు గరిగే శేఖర్ , జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు కట్ట కుమార్ హాజరయ్యారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పదాధికారులు మోర్చా నాయకులు సీనియర్ నాయకులు పాల్గొనడం జరిగింది

# వినాయక చవితి ఉత్సవాలు

## విఘ్నేశ్వరుని దర్శించుకుని అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా విగ్నేశ్వరుని దర్శించుకుని, అన్నదానం కార్యక్రమంలో పఠాన్ చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల భాగంగా అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ శివాలయం క్రాస్ రోడ్ వద్ద శ్రీ వరసిద్ధి వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని, జయలక్ష్మి నగర్ కాలనీ లోని వినాయక మండపంలో ప్రతిష్టించిన స్వామివారిని దర్శించుకున్నరు.

# శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి** శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. జిన్నారం మండల పార్టీ అధ్యక్షుడు రాజేష్ నాయకత్వంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి అరిక పూడి గాంధీ ఇంటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పడానికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో ఎమ్మెల్యే లను, ఎమ్మెల్సీ లను, నాయకులను, కార్యకర్తలను ఎక్కడికి అక్కడ అరెస్ట్ చేసి లాఠీ ఛార్జ్ చేయడాన్ని ఆ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటి పైన నిన్న ప్రభుత్వం సహకారంతో దాడి చేయడం సిగ్గు చేటని, ఇలాంటి అరెస్ట్ లు బిఆర్ఎస్ పార్టీని , నాయకులను ఏమి చేయలేవు అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు వెంకటేష్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు రాజేష్, నాయకులు మాజీ ఎంపీటీసీ ఆకుల భార్గవ్, నరేందర్,గ్రామ కమిటీ అధ్యక్షులు బాలు,గణేష్, మీట్టు, సురేష్,మహేష్, జీతూ, శ్రీకాంత్, ప్రణీత్, హామర్ సింగ్, మధు గౌడ్, ఆదర్శ, అరవింద్, మహేందర్ వర్మ,అజయ్, లతిప్, మోసు తదితరులు పాల్గొన్నారు.

# పాడి కౌశిక్ రెడ్డిపై దాడిని ఖండించిన మాజీ ఎంపీపీ జల్లిపల్లి

**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 13 నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో గత పదేళ్ళలో లేనటువంటి పాలనను ఇప్పుడూ చూస్తున్నామని, గత పదేళ్ళలో మా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో ప్రతి పక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ని విమర్శలు చేసిన మాటలతో సమాధానం చెప్తూ అభివృద్ధి చేశామే తప్ప ఇలా గుండా గిరి చేయలేదని, ఈ ఇందిరమ్మ రాజ్యంలో శాసన సభ్యులకే రక్షణ కరువైందని, సామాన్యుల పరిస్థితి ఎలా ఉంటుందో అని, ముందు ముందు ఏం జరుగుతుందో అని రాష్ట్ర ప్రజలు భయపడుతున్నరని ఆయన తెలిపారు. ఆయన పార్టీ మారలేదని చెప్పిన అరికపూడి గాంధీ ఇంటి మీద బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తానని కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలలో తప్పేముందని, పార్టీ మారలేదని ఆయనే అన్నారు కదా మరి ప్రతి పక్ష హెూదాలో పదవి అనుభవించే ఆరికపూడి గాంధీ ఇంటి మీద మరి ప్రతిపక్ష బిఆర్ఎస్ జెండా ఎగరవేయాలని ఆయన కోరారు.

# తక్షణమే రాష్ట్రానికి వరద సాయం అందించండి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోమారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి





**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన తెలంగాణకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మరోమారు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. విపత్తు నిధుల వినియోగం విషయంలో కేంద్రం అమలు చేస్తున్న కఠినమైన నిబంధనలు సడలించాలని అభిప్రాయపడ్డారు. ఇప్పుడున్న నిబంధనలు చూస్తే.. తెలంగాణ రాష్ట్రం మొత్తం మునిగిపోయినా ఎన్డీఆర్ఎఫ్ లో అందుబాటులో ఉన్న రూ.1350 కోట్లల్లో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి కేంద్ర అధికారుల బృందం దృష్టికి తీసుకెళ్లారు. ఒక కిలోమీటర్ రోడ్డు దెబ్బతింటే, కేవలం ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని రేట్లకు నిర్ణయించారని.. దీంతో తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టే పరిస్థితి లేదన్నారు. రాష్ట్రంలో జరిగిన నష్టంతో పాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎస్ఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్రానికి నివేదిస్తామని, వాటిని పరిశీలించి విపత్తు సాయం అందించాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో రాష్ట్రంలో అపార నష్టం సంభవించిందని ముఖ్యమంత్రి వివరించారు. ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,032 కోట్ల నష్టం వాటిల్లిందని అన్నారు. ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉందన్నారు. తనతో పాటు మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించటంతో భారీగా ప్రాణనష్టం తగ్గిందని చెప్పారు. వేలాది ఇండ్లు దెబ్బతిన్నాయని, లక్షలాది ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు. పంట పొలాల్లో బండరాళ్లు, కంకర, మట్టి మేటలు వేయటంతో రైతులు కోలుకోలేనంత నష్టపోయారని చెప్పారు. చాలా చోట్ల రహదారులు, రోడ్లు, కల్వర్టులు, చెర్వులు కొట్టుకు పోవటంతో నష్టం ప్రాథమిక అంచనాలను మించిపోయిందని వివరించారు. రాష్ట్రంలో వరదలతో వాటిల్లిన నష్టాన్ని పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర అధికారుల బృందంతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. శుక్రవారం సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్? రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితర అధికారులు పాల్గొన్నారు. ఖమ్మం పట్టణంలో మున్నేరు వాగుతో ఉన్న వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే శాశ్వత పరిష్కారమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి కేంద్రం తగినన్ని నిధులు కేటాయించేలా చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తనవంతుగా నిధుల వాటాను భరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాకాసి తండా, సత్యనారాయణ తండాతో పాటు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న తండాల ప్రజలను సమీపంలో సురక్షితంగా ఉండే ప్రాంతంలో ఇళ్లను కేటాయిస్తామని చెప్పారు. ఇండ్ల నిర్మాణాలకు అవసరమైన సాయం అందించాలని కేంద్రాన్ని కోరుతున్నామన్నారు. వరదలు, ప్రకృతి విపత్తులు సంభవించిన తర్వాత ఆదుకోవటం కంటే, నివారించే చర్యలపై ఎక్కువ దృష్టి సారించాలని ముఖ్యమంత్రి అన్నారు. వర్షపాతం, హీట్ వేవ్? లాంటి వాతావరణ, పర్యావరణానికి సంబంధించిన విపత్తులపై వీలైనంత ముందుగా హెచ్చరికలు జారీ చేసేలా ఏర్పాట్లపై ఎక్కువగా దృష్టి సారించాలని కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి సూచించారు. భవిష్యత్తులో వరదలు వచ్చినప్పుడు ఆదుకునేందుకు, తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉన్నపోలీసు బెటాలియన్లను ఉపయోగించుకుంటామని సీఎం తన ఆలోచనలను కేంద్ర బృందంతో పంచుకున్నారు. ప్రతి బెటాలియన్లో ఎంపిక చేసిన వంద మందికి ప్రత్యేక శిక్షణను అందిస్తామని అన్నారు. వారికి అవసరమైన పరికరాలు, శిక్షణ, నైపుణ్యం నేర్పేందుకు ఎన్డీఆర్ఎఫ్ సాయం కోరుతున్నామని అన్నారు. మేడారం అటవీ ప్రాంతంలో ఇటీవల దాదాపు 50 వేల ఎకరాల్లో చెట్లు నేలమట్టమైన సంఘటన సమావేశంలో చర్చకు వచ్చింది. అటవీ ప్రాంతంలో జరిగినందున ఎలాంటి ముప్పు వాటిల్లలేదని, మైదాన ప్రాంతంలో జరిగితే భారీ ప్రమాదం వాటిల్లేదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. దేశంలో ఇప్పటివరకు ఇలాంటి సంఘటన జరిగినట్లు తమ దృష్టికి రాలేదని కేంద్ర బృందం అభిప్రాయపడింది. అందుకే కేంద్రం నుంచి నిపుణుల బృందాన్ని పంపించి శాస్త్రీయంగా అధ్యయనం చేయించాలని ముఖ్యమంత్రి కోరారు. అలాంటి సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను కూడా పరిశీలించాలని సూచించారు. ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర అధికారుల బృందం రెండు బృందాలుగా విడివడి రెండు రోజులుగా ఖమ్మం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల్లో పర్యటించింది. భారీ వర్షాలతో వరదలతో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించింది. ఎన్?డీఎంఏ సలహాదారు కల్నల్? కేపీ సింగ్? సారధ్యంలో ని ఈ బృందంలో కేపీ సింగ్? తో పాటు శాంతినాథ్? శివప్ప, మహేష్? కుమార్?, నాయల్? కాన్సన్?, రాకేష్? మీనా, శశివర్ధన్? రెడ్డి ఉన్నారు.

# గిరిజన మ్యూజియం అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలి

## ■ ఐటిడిఏ పిఓ రాహుల్



**కొత్తగూడెం(భద్రాచలం ) సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** మారుమూల దట్టమైన అటవీ ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసించిన పాత తరం ఆదివాసి గిరిజన కుటుంబాలు సంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు కాపాడుకుంటూ జొన్న, గటక, రాగి సంగటి వంటి ఆహారం తీసుకొని దేహంలో శక్తిని కూడగట్టుకొని వంద సంవత్సరాల పైనే జీవించారని, వారి జీవనశైలికి సంబంధించిన మ్యూజియమును అభివృద్ధి కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియంను ఆయన సందర్శించి, మ్యూజియంలోని పాతతరం సంబంధించిన ప్రతి వస్తువుకు సంబంధించిన అంశము గిరిజనులు వాడిన వస్తువుల యొక్క విధానము మరియు పాత తరం వస్తువులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసి గిరిజన గ్రామాలలోని జీవన విధానాలు, సాంస్కృతి సాంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, కొండరెడ్ల జీవనశైలి ప్రతిభంభించేలా మ్యూజియంలో పొందుపరిచాలని అన్నారు. ఆదివాసి గిరిజన గ్రామాలలో ఏ కార్యం తలపెట్టిన తప్పనిసరిగా పూజా కార్యక్రమాలు ఊరంతా కలిసి చేస్తారని, ఇప్పటికీ కొన్ని ఆదివాసి గిరిజన గ్రామాలలో పాత తరం గిరిజన కుటుంబాలు వారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు పాటిస్తూ నేటి తరానికి మార్గదర్శకులుగా నిలుస్తూ గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా కాపాడుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం మ్యూజియంలో పొందుపరిచిన కళాకృతులను పరిశీలించి దేశ విదేశాల నుండి భద్రాచలానికి వచ్చి సీతారామచంద్రస్వామిని దర్శించుకున్న భక్తులకు ట్రైబల్ మ్యూజియం సందర్శనకు వచ్చినప్పుడు గిరిజనుల సాంప్రదాయాలకు సంబంధించిన బొటానికల్ రెస్టారెంట్, మోడల్ కాటేజ్, మట్టి ఇల్లు, చేపల చెరువు మరియు బోటు, పిల్లల కొరకు సైక్లింగ్ బోటు, నాయక పోడ్ , కోయతెగ ట్రైబల్కి కళాకృతులు, వెదురు బొంగులతో తయారు చేసిన వస్తువులు, గిరిజన వంటకాలు, హ్యాండ్ క్రాఫ్ట్, గిరి ప్రోడక్ట్, తాటాకులతో తయారుచేసిన హస్తకళలు, మరియు న్యూట్రిషన్ తో తయారు చేసిన ఆహార వస్తువులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేయాలని, మ్యూజియం చూడ్డానికి వచ్చే ప్రతి ఒక్కరు ఆదివాసి వంటకాలు తయారు చేసి వంటకాలు రుచి చూసి, ఈ కళాకృతులకు సంబంధించిన ప్రతి వస్తువును కొనుగోలు చేసుకుని వెళ్లేలా మ్యూజియంను అభివృద్ధి చేయాలని, అలాగే ఆర్చరీ క్లబ్, ఆదివాసి గిరిజనుల సాంప్రదాయాలకు సంబంధించిన బట్టలు టూరిస్టులు వేసుకొని ఆనందించి కొనుగోలు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, జేడియం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల పనులకు శంకుస్థాపన

## ప్రణాళికాబద్ధంగా డివిజన్ల అభివృద్ధి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** జిహెచ్ఎంసి పరిధిలోని డివిజన్లను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్, శిశు మందిర్ కాలనీలలో 20 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు డివిజన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. నూతన కాలనీలలో రహదారులు, అంతర్గత డ్రైనేజీల నిర్మాణ పనులకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, అఫ్జల్, వెంకటేష్, అజ్మత్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏచూరి మృతి పట్ల సంతాపం



**పఠాన్ చెరు - నవభూమి ప్రతినిధి-** పటాన్ చెరు ప్రాంతంలోని శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో పీడిత ప్రజల ప్రియతమ నేత, చట్టసభలలో పేదల గళాన్ని వినిపిస్తూ అట్టడుగువర్గాల అభివృద్ధికి తన జీవితాన్ని త్యాగంచేసిన దార్శినికుడు, ప్రజాపోరాట యోధుడు, సిపిఎం పార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు, శాండ్విక్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. పాండురంగా రెడ్డి,సీతారాం ఏచూరిగారి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏచూరిగారి మరణం కార్మికలోకానికి, లౌకికవాదానికి, భారత కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. 72 సం?? ఆయన జీవితకాలంలో విద్యార్థి దశనుండి మొదలు 52 సం?? పాటు ఆయన ప్రజా ఉద్యమ రాజకీయ ప్రస్తానంలోనే ఉన్నారని, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, కార్మిక, కర్షక, ప్రజా పోరాటాలకు మద్దతుగా పార్లమెంట్ లోను బయట తన గళాన్ని వినిపించిన విప్లవ యోధుడని అన్నారు. ఆయన రాజకీయ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతిఒక్కరు కృషిచేయడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని కార్మికలోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎమ్. మనోహర్, వైస్ ప్రెసిడెంట్ ఎ.వీరరావు, జాయింట్ సెక్రెటరీ సదాశివరెడ్డి, ట్రెజరర్ హెచ్. వెంకట్రావు, కమిటీ సభ్యులు మరియు కార్మికులు హాజరయ్యారు.

# నేడు మామునూరు సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులు

**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 13 :** మండల పరిధిలోని మామునూరు విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతు పనులలో భాగంగా నేడు శనివారం సబ్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలగ నున్నదని ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. మామునూరు,రాజులదేవర పాడు,బుచ్చిరెడ్డిపాలెం, చొప్పకట్లపాలెం,బనిగండ్ల పాడు గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని మామునూరు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ శ్రీనివాసరావు తెలిపారు. కావున గృహ విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ అంతరాయాన్ని గమనించి తమ అవసరాలను పూర్తిచేసుకోవాలి అన్నారు.

# తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమఉపాధ్యాయురాలు అవార్డు గ్రహీత నాగేశ్వరిని సన్మానించిన పటేల్ గూడ యువత





**ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (నవభూమి ప్రతినిధి ),** తెలంగాణ రాష్ట్ర స్థాయిలోఉత్తమఉపాధ్యాయురాలుగా అవార్డు గ్రహీత నాగేశ్వరిని సన్మానించిన పటేల్ గూడ యువతతమ గ్రామానికే వన్నే తెచ్చిన గౌరవ ఉపాధ్యాయురాలు శ్రీమతి నాగేశ్వరీ గారు, ఈరోజు వారినీ గౌరవంగా సన్మానించిన సంగరెడ్డి జిల్లా పటేల్ గూడ యువత. ఈ కార్యక్రమంలో పటేల్ వినోద్, పన్యాల క్రిష్ణ , గుల్లకుంట మల్లేశ్ , కొడకంచి వినోద్ , పటేల్ రాము, కొడకంచి కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన కొలను హనుమంతు రెడ్డి

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ లోని అపురూప కాలనీ లో నిర్వహించిన వినాయక ఉత్సవాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా వినాయకుని ప్రత్యేక పూజలో పాల్గొని ప్రజలందరూ ఆయువు ఆరోగ్యాలతో సుఖసంతోషాలతో, స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ వారిపై ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో 130 డివిజన్ అధ్యక్షులు సోమన్నాగారి శ్రీధర్ రెడ్డి, నాగి రెడ్డి, జగదీష్, బాలాజీ, కరణ్ , రాజు చరీ, చంద్రశేఖర్, రాజశేఖర్, ఎం ఎస్డ్ఆర్, తులసి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.





# నగేష్ ముదిరాజ్ ను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు





**వనస్థలిపురం నవభూమి ప్రతినిధి :**గురువారం రోజు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడికి ప్రతిఘటనంగా జిల్లా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నగేష్ ముదిరాజ్ ను శుక్రవారం ఉదయం 10:00 గంటలకు పోలీసులు వారసిగూడలోని వారి ఇంటి వద్ద భారీ బందొబస్తుతో హౌస్ అరెస్టు చేశారు ఈ సందర్భంగా నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న తప్పులను మరియు హామీల అమలు విషయంలో హరీష్ రావు మరియు పార్టీ నాయకులు నిలదీస్తే ఏం చేయాలో అర్థం కాని ప్రభుత్వం ప్రజల మధ్యలో ఒక సంవత్సరం కూడా పూర్తి చేసుకోక ముందే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ముట్టుకున్న విషయం తెలుసుకున్న రేవంత్ రెడ్డి ఈ విధంగా బిఆర్ఎస్ నాయకులు అరెస్ట్ చేయడం కరెక్ట్ కాదని వారన్నారు ప్రజాస్వామ్యం పద్ధతిలో శాంతియుత పోరాటాలు చేస్తామని,ప్రజలకు వాస్తవ పరిస్థితులు అర్థం అయ్యావని అన్నారు ప్రజా పాలన అంటే నిర్బంధాల అని ప్రశ్నించారు

# వినాయకుడికి పూజలు చేసిన కేఎం ప్రతాప్

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందానగర్, విజయనగర్ కాలనీలో, సంక్షేమ సంఘం వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద,వారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,పెద్దలు, శ్రీ కె.యం.ప్రతాప్ విచ్చేసి విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించి, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ రియాజ్,మల్లం శ్రీనివాస్ గౌడ్,బాలు నేత,మురళీకృష్ణ, బాబు మియా, జలీల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





# రాష్ట్రంలో వరదలతో నష్టంపై పలు విజ్ఞప్తులను కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లిన సీఎం



**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రంలో వరదలతో నష్టంపై పలు విజ్ఞప్తులను కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లిన సీఎం వరదలతో తీవ్ర నష్టం జరిగిందన్న సీఎం. వరదల నేపథ్యంలో ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయంగా నిధులు విడుదల చేయాలని కోరిన సీఎం. ఖమ్మం మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే అక్కడ వరద నివారణకు శాశ్వత పరిష్కారమని తెలిపిన సీఎం. భవిష్యత్ లో రాష్ట్రంలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకునేందుకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలని కోరిన సీఎం. శాశ్వత పరిష్కారం కోసం కేంద్రం యాక్షన్ ప్లాన్ ఉండాలని విజ్ఞప్తి చేసిన సీఎం.

# రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం





**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి హరీష్ రావు రాష్ట్రవ్యాప్తంగా బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టు చేసిన బిఆర్ఎస్ శ్రేణులను తక్షణమే విడుదల చేయాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ల ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయకుండా, బిఆర్ఎస్ శ్రేణులను అరెస్టులు చేయడం అప్రజాస్వామికం. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఎమ్మెల్యే పై దాడి చేసిన ఎమ్మెల్యే గాంధీ, వారి అనుచరులు, కాంగ్రెస్ గూండాలను అరెస్టు చేయాలి

# క్రైస్తవ సమాజం నుంచి ఒకరిని వీసీగా నియమించండి







**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** క్రైస్తవ సమాజం నుండి బీసీసీ మైనార్టీ నుండి ఒకరిని వైస్ ఛాన్సల్ గా నియమించాలని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని ఏసీటీసీ ప్రిన్సిపాల్ రెవరెట్ స్వామి రాజ్ కోరారు శుక్రవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవ సమాజాన్ని గుర్తించడమే కాకుండా రాష్ట్ర విద్యా సంస్థల్లో వారికి సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు లౌకిక ప్రజాస్వామ్య పేద అనుకూల తెలంగాణను ప్రోత్సహించే కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రైస్తవులు ఎప్పటికీ కట్టుబడి ఉన్నారని సమాన ప్రాతినిథ్యం సమాజ న్యాయం కోసం వారి పిలుపును వారి కోరికను ప్రత్యేకంగా క్రైస్తవులు అభిమానించే కాంగ్రెస్ ప్రభుత్వం తప్పక నెరవేస్తుందని ఆయన చెప్పారు ఈ సమావేశంలో క్రైస్తవ జేఏసీ అధ్యక్షుడు ప్రొఫెసర్ భాస్కో, అఖిల భారత క్రైస్తవ ఫెడరేషన్ జాతి అధ్యక్షులు రేవరేట్ డేవిడ్ కదారి, క్రైస్తవ జేఏసీ పిఆర్ఓ చిట్టిబాబు , సంపాదకులు డాక్టర్ కె పూర్ణ ప్రజ్ఞభారతి తదితరులు పాల్గొని ప్రసంగించారు

# విప్లవ మేధావి కమ్యూనిస్టు యోధుడు సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమానికి దేశానికి తీరని లోటు

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్





**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సిపిఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా షాపూర్ నగర్ సిపిఎం కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజా ఉద్యమాలకు, వామపక్ష ఉద్యమానికి తీరని లోటు అని, అన్నారు ఎమర్జెన్సీ టైంలో ఇందిరాగాంధీని వైస్ ఛాన్సలర్గా ఉండొద్దని విద్యార్థినేతగా ప్రశ్నించిన యోధుడని ఎస్ఎఫ్ఐ, సిపిఎం జాతీయ రాజకీయాల్లో దేశ సంకీర్ణ ప్రభుత్వాల ఏర్పాటుకు బీజం వేసిన నాయకులు కామ్రేడ్ సీతారాం ఏచూరి అని అన్నారు . దేశ ప్రజలను సంఘటితం చేస్తూ ఉపాధి హామీ చట్టం తెచ్చి కార్మిక వర్గాలల్లో వెలుగు నింపిన మహోన్నత వ్యక్తి ఏచూరి అని అన్నారు. సీతారాం ఏచూరి మరణం వామపక్ష ఉద్యమాలకు ప్రధానంగా సిపిఎం పార్టీకి ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఈ దేవదానం ఆర్ స్వాతి కె. శ్రీనివాస్. టీవీఎస్ రమణ జి. వెంకన్న సైదులు. మైసయ్య మల్లారెడ్డి. శ్రీశైలం బాషా. కరుణాకర్ యాదవ రెడ్డి . పార్టీ సానుభూతిపరులు పార్టీ కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

# పురోగతిపై అధికారులను వివరాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** జీహెచ్ఎంసీ పరిధిలో రోడ్లు, ఫుట్ పాత్ ల అభివృద్ధి, క్లీనింగ్, ఇతర పనుల్లో పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న సీఎం. టెండర్లు పొంది పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దన్న సీఎం. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేసిన సీఎం. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15రోజుల్లోగా అందించాలన్న సీఎం. తప్పుడు రిపోర్ట్ లు ఇస్తే అధికారులపైనా చర్యలు తప్పవన్న సీఎం. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయడంలో ట్రాన్స్ జెండర్ లను వాలంటీర్స్ గా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలన్న సీఎం. హోమ్ గార్డ్స్ తరహాలో వారికి ఉపాధి కల్పించే చర్యలు తీసుకోవాలన్న సీఎం. ఆసక్తి ఉన్నవారి వివరాలను సేకరించాలని అధికారులకు ఆదేశించిన సీఎం.



# స్కూల్ వ్యాన్ డ్రైవర్ నిర్లక్ష్యంతో ఐదేళ్ల చిన్నారి మహన్విత మృతి,

### స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి, డ్రైవర్ కు శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలి,



**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** దుండిగల్ పియస్ పరిది మల్లంపేట్ లో గల ఓక్ లీఫ్ హై స్కూల్ బస్సు ప్రమాదం.ఫస్ట్ క్లాస్ చదువుతున్న మహన్విత పై నుండి వెల్లిన స్కూల్ బస్సు. మహన్విత అక్కడికక్కడే మృతి.మమత హాస్పిటల్ కి తరలింపు..డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమంటూ తల్లిదండ్రుల ఆరోపణలు డ్రైవర్ ని సంఘటన స్థలం నుండి పంపించిన స్కూల్ యాజమాన్యం నా కూతురు మృతికి కారణమైన స్కూల్ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. డ్రైవర్ ను కఠిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కేసును దుండిగల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# సీతారాం ఏచూరి మరణం దేశ ప్రజల ఉద్యమానికి తీరని లోటు

### సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్,




**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర నాయకులు ఏసురత్నం, నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ లు అన్నారు. సీతారాం ఏచూరి చిత్రపటానికి నేడు జగద్గిగుట్ట సీపీఐ కార్యాలయంలో పూలమాలాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజల వైపు మాట్లాడుతూ, ఈ దేశంలో వామపక్ష పార్టీల ఐక్యత కోసం పాటుపడ్డారని, అనేక పోరాటాలకు నాయకత్వం వహించి గొప్ప వక్తగా,పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ కార్యవర్గ సభ్యుడు హరనాథ్,ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్,శాఖ కార్యదర్శి సహదేవరెడ్డి, మునిసిపల్ అధ్యక్షుడు రాములు, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు,సీపీఐ నాయకులు ఇమామ్, నగేష్ పాల్గొన్నారు.

# 17నుంచి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛత హీసేవ కార్యక్రమాలు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** దుండుగల్ మున్సిపాలిటీ పరిధిలో "స్వచ్ఛత హీసేవ 2024 కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగు కార్యక్రమాల పోస్టర్స్ ను మున్సిపల్ కమిషనర్ కే సత్యనారాయణ రావు ఉంటే : కార్యక్రమాన్ని ప్రారంభించినారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీమతి ఎస్ సునంద ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ పి సాత్విక్, సానిటరీ ఇన్స్పెక్టర్స్ రామచందర్, అంజయ్య, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ జవాన్లు, మున్సిపల్ బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# పోలీసుల నిర్బంధంలో తల్లాడ మండల బి ఆర్ఎస్ పార్టీ నాయకులు

**తల్లాడ. నవభూమి సెప్టెంబర్ 13-** హరీష్ రావు అరెస్టు నిరసనగా ఖండిస్తూ హైదరాబాద్ బయలుదేరిన తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రెడ్ యం వీర మోహన్ రెడ్డి,

# శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం





**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 576 దరఖాస్తులు అందాయి. సాంఘిక సంక్షేమ శాఖ కు సంబంధించి 214, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 78, విద్యుత్ శాఖ కు సంబంధించి 56, మైనారిటీ వెల్ఫేర్ కు సంబంధించి 44, పంచాయతి రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 44, ఇతర శాఖలకు సంబంధించి 140 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి శ్రీమతి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# బీసీల 'కుల గణన' రిజర్వేషన్‌ల విషయమై సంప్రదింపులు చేయటం జరిగింది. ఈ సమావేశం

**హైదరాబాద్, సెప్టెంబర్ 13, నవభూమి ప్రతినిధి-** తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ కమిషన్ సభ్యులు ఈ రోజు పూర్వ బీసీ కమిషన్ అధ్యక్షులు సభ్యులతో సమావేశమై బీసీల "కుల గణన" రిజర్వేషన్ ల విషయమై సంప్రదింపులు చేయటం జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న సభ్యులకు తాము గతం లో సేకరించినటువంటి సమాచారాన్ని సమావేశం లో వ్యక్తపరచి ప్రస్తుత కమిషన్ కు అన్ని విధాల సహాయసహకారాలు అందిస్తామని తెలపడం జరిగింది. తరుచుగా సమావేశమై పరస్పర చర్చలు జరుపుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. ఈ సమావేశం లో ఛైర్మన్ శ్రీ జి.నిరంజన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి బాల లక్ష్మి గార్లు పాల్గొనగా పూర్వ బీసీ కమిషన్ ఛైర్మన్ శ్రీ.బి.ఎస్. రాములు, డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు సభ్యులు డాక్టర్ ఆంజనేయ గౌడ్ , జూలూరి గౌరీ శంకర్, సి.హెచ్, ఉపేంద్ర, శుభ ప్రద్ పటేల్, కే. కిశోర్ గౌడ్ పాల్గొన్నారు.







# ఎస్‌వి మధుకర్ రెడ్డి, అధ్యక్షతన గణేష్ ఘనంగా ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ గౌరీష్ హాజరు

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (నవభూమి ప్రతినిధి),**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం131 డివిజన్ కుత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ లో వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్.వి మధుకర్ రెడ్డి, అధ్యక్షతన గణేష్ ఉత్సవాలలో భాగంగా గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ గౌరీష్, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిఐ మల్లేష్ , సత్యాన్ స్కూల్ ప్రిన్సిపల్ చింతల మల్లేశం, అసోసియేషన్ మెంబర్స్ భగవాన్ రెడ్డి, చింతల మహేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బజార్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాజీ జ్ఞానేశ్వర్ మనోహర్ ప్రెసిడెంట్ ఇమ్మడి సీతారామయ్య, పుండరీకం, జగదీశ్వర్ రావు, అరవింద్, గిరి, సుబ్రహ్మణ్యం, షేక్ శ్రీను, శ్రీనివాస్, చందు, నర్సింగ్ రావు, సుబ్బయ్య, రాజమల్లు, గోపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజన్, శ్రీహరి, రతికాంత్, శేఖర్, వీరయ్య, పాపారావు, నర్సింగరావు, త్రిమూర్తులు, శంకర్రావు, ఆంజనేయ చారి, కాలనీ వాసులు అధిక సంఖ్యలో గణేష్ నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది







# హాస్టల్ పిల్లలకు వైద్య పరీక్షలు

**టేకులపల్లి సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి :** మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే బాయ్స్ హాస్టల్ లో మండల వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో వైద్య బృందం శిబిరం నిర్వహించి, పిల్లలకు చికిత్స అందించారు. పిల్లలకు ఈ సీజన్లో వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరిగింది. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధుల బారిన పడకుండా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు రవీందర్ రావు, స్టాఫ్ నర్స్ రేష్మా, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఏఎన్ఎంలు సులోచన, చంద్రకళ, ధనసరి రాంబాబు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, సనత్ నగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ కోటా నీలిమ వివిధ గణేశ మండపాల సందర్శన

**ఖైరతాబాద్ సెప్టెంబర్ 23( నవభూమి ప్రతినిధి),**టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మరియు సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ కోటా నీలిమ వివిధ గణేశ మండపాలను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా బన్సిలాల్ పేట డివిజన్‌లో 26 అడుగుల ఎత్తుతో ఉన్న నియోజకవర్గంలోనే అతిపెద్ద గణేశ మండపాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి , మల్లం రమేష్ , పండు గౌడ్ రాజశేఖర్ శ్రవణ్ , సునీల్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సత్కారపూర్వకంగా పాల్గొన్నారు.డాక్టర్ కోటా నీలిమ గణేశ మండప నిర్వాహకులను అభినందిస్తూ, ఈ మహా గణేశోత్సవంసాంప్రదాయాలకు కట్టుబడి ఉన్నప్పటికీ, సమాజంలో సమగ్ర అభివృద్ధికి స్ఫూర్తి కలిగించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. ప్రత్యేకంగా, ఈ మహోత్సవం సందర్భంగాసామరస్యాన్ని పెంపొందించుకోవడం ఎంతగానో అవసరం అని మానవీయంగా పేర్కొన్నారు. అంతేకాక, వారు గణేశ



మండప నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, తమ కార్యకలాపాలు ప్రశాంతత మరియు సౌహార్దంతో ముందుకు సాగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు అందరూ ఒకటిగా మనోభావాలను వ్యక్తపరిచారు.

# ఆహ్వాన పత్రికలను అందజేశారు

**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలు కాలనీలు బస్తీల నుండి ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి వినాయక నిమజ్జనం ఇతర శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను అందజేశారు. పలువురు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. వాటిని స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.





# ఖబర్దార్ కౌశిక్..

## వళ్ళు నోరు అదుపులో పెట్టుకో

### కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్



**శామీర్‌పేట, సెప్టెంబర్ 13 (నవభూమి ప్రతినిధి) :** బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి మతి భ్రమించిందని, ఖబర్దార్ కౌశిక్.. వళ్ళ నోరు అదుపులో పెట్టుకో అని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్ హెచ్చరించాడు. శుక్రవారం ఆయన శామీర్‌పేటలోని ఎన్ పి జి డ్రీం వ్యాలీలో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశాంతంగా ప్రజా పాలన చేస్తుంటే బీఅర్ఎస్ నాయకులు ఓర్వలేక నిందలు వేస్తున్నారని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీరుపై నక్క ప్రభాకర్ గౌడ్ మండి పడ్డారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై కౌశిక్ రెడ్డి అనుచితమైన వాఖ్యలు చేయడాన్ని ప్రభాకర్ గౌడ్ తీవ్ర స్థాయిలో వ్యతిరేకించారు. కౌశిక్ రెడ్డి అహంకారంతో మాట్లాడుతున్నాడని, దమ్ముంటే రాజీనామా చేసి మళ్ళీ గెలువలని సవాల్ చేశారు. గాంధీనీ తాము కాపడుకుంటామని, ఎలాంటి హాని జరుగనివ్వమని పేర్కొన్నారు. బీఅర్ఎస్ నాయకులు ఆంధ్ర, తెలంగాణ ఫీలింగ్ తెస్తున్నారని కాంగ్రెస్ కు అందరు సమానమేనని అన్నారు. గతంలో 30 మంది టీడీపీ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లోకి తీసుకోలేదా అని వారు చేస్తే ఒప్పు మేము చేస్తే తప్పా అని ప్రభాకర్ గౌడ్ ప్రశ్నించారు. కౌశిక్ రెడ్డి చిల్లర రాజకీయాలు మానుకోవాలని సూచించారు. పదవులు పోయేసరికి బిఅర్ఎస్ నాయకులు తట్టుకోలేక పోతున్నారని నక్క ప్రభాకర్ అన్నారు. కౌశిక్ రెడ్డి అహంకారంగా మానుకోవాలని సూచించారు లేదా పరిణామాలు మరోలా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వై ఎస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ముజీబ్, అశోక్, వెంకటేష్, భిక్షపతి, రమేష్, భాస్కర్ గౌడ్, నర్సింహా రెడ్డి, ఎం ఆంజనేయులు, ఎస్ ఆనంద్, పి నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో ఎంపి ఈటల రాజేందర్







**కుత్బుల్లాపూర్ ( నవభూమి ప్రతినిధి)** ఎంపీ ఈటల రాజేందర్ గారితో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ మల్లారెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొన్నారు.

# 131 డివిజన్ వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్.వి మధుకర్ రెడ్డి, అధ్యక్షతన ఘనంగా గణేష్ ఉత్సవాలు

## ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ డివిజన్









## కార్పొరేటర్ గౌరీష్ హాజరు

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 13 (నవభూమి ప్రతినిధి),** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం131 డివిజన్ కుత్బుల్లాపూర్ వెంకటేశ్వర నగర్ లో వెంకటేశ్వర నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్.వి మధుకర్ రెడ్డి, అధ్యక్షతన గణేష్ ఉత్సవాలలో భాగంగా గణేష్ నిమజ్జన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాకుత్బుల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ గౌరీష్, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ సిఐ మల్లేష్, సత్యాన్ స్కూల్ ప్రిన్సిపల్ చింతల మల్లేశం, అసోసియేషన్ మెంబర్స్ భగవాన్ రెడ్డి, చింతల మహేష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, బజార్ రెడ్డి, సురేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాజీ జ్ఞానేశ్వర్ మనోహర్ ప్రెసిడెంట్ ఇమ్మడి సీతారామయ్య, పుండరీకం, జగదీశ్వర్ రావు, అరవింద్, గిరి, సుబ్రహ్మణ్యం, షేక్ శ్రీను, శ్రీనివాస్, చందు, నర్సింగ్ రావు, సుబ్బయ్య, రాజమల్లు, గోపాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, రాజన్, శ్రీహరి, రతికాంత్, శేఖర్, వీరయ్య, పాపారావు, నర్సింగరావు, త్రిమూర్తులు, శంకర్రావు, ఆంజనేయ చారి, కాలనీ వాసులు అధిక సంఖ్యలో

## ఖబర్దార్ కౌశిక్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు..

# తెలంగాణ ఆడపడుచులకు క్షమాపణ చెప్పాలి



**చర్ల సెప్టెంబర్ 13 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మచ్చ రాజా బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఖబర్దార్ కౌశిక్ రెడ్డి తెలంగాణలో ప్రశాంతమైన ప్రజా పరిపాలన జరుగుతుంటే నువ్వు సిచ్చు పెట్టాలని రెచ్చగొట్టే ద్వారని మానుకోవాలని ప్రశాంతమైన వాతావరణంలో తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం నీకు పద్ధతి కాదని, నీ బుద్ధి మార్చుకోకపోతే రాబోయే రోజులలో నీకు తెలంగాణ ప్రజలు సరైన గుణపాఠం చెబుతారని నువ్వు ఒక ఎమ్మెల్యే స్థానంలో ఉండి మిగతా ఎమ్మెల్యేలను చీర జాకెట్లు గాజులు కట్టుకోమనడం నీ జ్ఞానం లేని విజ్ఞతకే వదిలిపెడుతున్నాం మా తెలంగాణ ఆడపడుచుల్ని అవమానించే విధంగా నువ్వు చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండిస్తున్నాం. ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకో కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం తప్పుడు వ్యాఖ్యలు చేస్తే రోడ్డుమీద తిరగనివ్వమని హెచ్చరిస్తున్నాం. గుర్తుపెట్టుకో కౌశిక్ రెడ్డి నీ పుట్టుక కాంగ్రెస్ పార్టీ తోనే మొదలైందని తెన్నింటి వాసాలు లెక్కపెట్టే నువ్వు కాంగ్రెస్ పార్టీపై విమర్శ చేస్తున్నావు. ఈ రోజు కబ్జా కోరులతో చేతులు కలిపి నువ్వు టిఆర్ఎస్ పార్టీ తొత్తుగా వ్యవహరిస్తూ నువ్వు ఆత్మహత్య చేసుకుంటానని ప్రజలకు మాయ మాటలు చెప్పి నమ్మబలికి ఎమ్మెల్యే అయినావ్ మర్చిపోయావా నువ్వు ఇకనైనా నీ ప్రవర్తన మార్చుకోకపోతే రాబోయే రోజులలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది నువ్వు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని యావత్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి. లేదంటే నిన్ను తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ తిరిగిన అడ్డుకుంటామని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకత్వం తరఫున హెచ్చరిస్తున్నాం ఖబర్దార్ కౌశిక్ రెడ్డి ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకో కాంగ్రెస్ పార్టీతో పెట్టుకోకు పుట్టగతులు లేకుండా పోతావ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రాజా, సతీష్, నరేష్, సురేష్, పండు, నాని, దినేష్, రాజు, నరసింహ, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గాంధీ గుండాగిరీపై కఠిన చర్యలు చేపట్టాలి

## ■ మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

**హైదరాబాద్-నవభూమి:** పేరు లో గాంధీ పెట్టుకొని గుండాగిరీ చేస్తున్న ఎమ్మెల్యే అరికపూడి గాంధీ పై కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ డిమాండ్ చేశారు.మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకుల అరెస్ట్ కు నిరసనగా శుక్రవారం హైదరాబాద్ కు వెళ్ళడానికి సిద్దమైన సత్తుపల్లి బి ఆర్ ఎస్ శ్రేణులను పోలీసులు అడ్డుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈసందర్భంగా కూసంపూడి మహేష్ మాట్లాడుతూ కెసిఆర్ హయాంలో ధర్నా చౌక్ ఎత్తేస్తే అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేశాడన్నారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే గా గెలిచి కాంగ్రెస్ లోకి వెళ్లిన అరికపూడి గాంధీకి ప్రజా పద్దుల చైర్మన్ పదవి ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ లోనే ఉన్నానని గాంధీ చెప్పడం సిగ్గుచేటన్నారు.. పాడి కౌశిక్ ను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు అరికపూడి గాంధీని హౌస్ అరెస్టు ఎందుకు చేయలేదన్నారు. అందువలనే అయన అనుచరులు పోలీసుల సమక్షంలోనే కౌశిక్ రెడ్డి పై దాడి చేశారన్నారు. ఇందుకు పోలీసులు సహకరించారని ఆరోపించారు.. గాంధీ బి ఆర్ ఎస్ ఎమ్మెల్యే అయితే తెలంగాణ భవన్ కు రావాలన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలన్నారు.శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు తో సహా ఎమ్మెల్యే లను, బి ఆర్ ఎస్ శ్రేణులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు